కలెక్టర్‌ను సన్మానిస్తున్న ఎమ్మెల్యే కోవ లక్ష్మి , ఎంపీపీ మల్లికార్జున్ యాదవ్, బీఆర్ఎస్ నాయకులు

కలెక్టర్‌ను కలసిన బీఆర్ఎస్ నాయకులు

ఆసిఫాబాద్, మార్చి7 : నూతనంగా బాధ్యతలు స్వీకరించిన కలెక్టర్ వెంకటేష్ దోత్రేను గురువారం బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఎమ్మెల్యే కోవలక్ష్మితో కలిసి మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మల్లికార్జున్ యాదవ్,సింగిల్ విండో చైర్మన్ అలీబిన్‌హైమద్, నాయకులు బుర్స పోచయ్య,శ్రీనివాస్,ఇంతియాజ్ లాలా,జీవన్,నిసార్ తదితరులున్నారు.

పార్లమెంట్ ఎన్నికలకు సిద్ధంగా ఉండాలి

ఎస్పీ సురేశ్‌కుమార్

ఆసిఫాబాద్,మార్చి7: రానున్న పార్లమెంట్ ఎన్నికలకు పోలీస్ అధికారులు, సిబ్బంది సిద్ధంగా ఉండాలని ఎస్పీ సురేష్‌కుమార్ సూచించారు. గురువారం జిల్లా పోలీస్ కార్యాలయంలో పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా పోలీస్‌శాఖ ముందస్తు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, చేపట్టవలసిన చర్యలపై పోలీస్ అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా పోలీసులు అందరూ ఎన్నికల సంఘం నియంత్రణ, పర్యవేక్షణ,క్రమశిక్షణకు లోబడి పనిచేయాల్సి ఉంటుందని సూచించారు. ఎలక్షన్ సమయంలో పోలీసు అధికారులు తీసుకోవలసిన చర్యల గురించి క్షుణ్ణంగా అవగాహన కలిగి ఉండాలన్నారు. జిల్లాలో ముఖ్యమైన సరిహద్దు ప్రాంతాలలో చెక్ పోస్టల ఏర్పాటు చేయాలన్నారు. అల్లర్లు, సమస్యలు సృష్టించే వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆసిఫాబాద్,కాగజ్‌నగర్ డీఎస్పీలు సదయ్య , కరుణాకర్ , ఎస్బీ సీఐ రాణా ప్రతాప్, డీసీఆర్బీ సీఐ రమేష్ ఉన్నారు.

ఆదివాసీల సంస్కృతి మహోన్నతమైనది

కెరమెరి, మార్చి 7: ఆదివాసీల సంస్కృతి, సంప్రదాయాలు మహోన్నతమైనవని ఉట్నూర్ ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి ఖుష్బూ గుప్త అన్నారు. గురువారం డీడీ రమాదేవితో కలిసి మండలంలోని జోడేఘాట్ గ్రామాని సందర్శించి కుమ్రం భీం విగ్రహం, సమాధి వద్ద పూలమాలలు వేసి ఘన నివాళ్లు అర్పించారు. ఆదివాసీలు విద్యతో పాటు అన్ని రంగాల్లో రాణించేలా పాటుపడాలని, అందుకు తమ వంతు కృషి చేస్తామని సూచించారు. ఏటీడీవో పురుశోత్తం, జోడేఘాట్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆత్రం మోతీరాం ఉన్నారు.

రాష్ట్ర స్థాయి పోటీలకు విద్యార్థుల ఎంపిక

రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులతో పాఠశాల సిబ్బంది

ఆసిఫాబాద్, మార్చి7: రాష్ట్ర స్థాయి జూనియర్ బాలుర హ్యాండ్ బాల్ పోటీలకు పట్టణంలో సెంట్‌మెరి పాఠశాలకు చెందిన మందాడే నవీన్, బొమ్మెన సాయి వర్ధన్ ఎంపికయ్యారు. ఈ నెల 8,9,10వ తేదిల్లో వరంగల్‌లో జరుగనున్న రాష్ట్ర స్థాయి జూనియర్ హ్యాండ్‌బాల్ పోటీల్లో పాల్గొనున్నారు. ఎంపికైన విద్యార్థులకు పాఠశాల ప్రిన్సిపాల్ మేరి, కరస్పాండెంట్ ఝున్సీ, టీచర్లు వసల తామస్,మహిపాల్,సీతారాం,సయ్యద్ మోషిన్,శైలజ, పీఈటీ కడతల రాకేష్,కిరణ్,అర్చన అభినందించారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED
WANTED
jobs
★త్రివేణి హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. Ph: 9160900024 / 9640400073.
NT-311802-All

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లైయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం
200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి
50/- మాత్రమే
3+1 స్కీం కలదు
GST 5% వర్తించును
91827 77676, 91827 77679
91827 77671, 91827 77677

గ్రామాల అభివృద్ధే ధ్యేయం

ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవ లక్ష్మి, జడ్పీ చైర్మన్ కోనేరు కృష్ణారావు

రెబ్బెన, మార్చి 7: గ్రామాల అభివృద్ధే తమ ధ్యేయం అని ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవ లక్ష్మి, కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా జడ్పీ ఛైర్మన్ కృష్ణారావు అన్నారు. మండలంలోని రాంపూర్, పులికుంట, రోళ్లపహాడ్ గ్రామాలకు ఐటీడీఏ నిధుల నుండి మంజూరైన బీటీ రోడ్డు పనులకు గురువారం కొబ్బరికాయ కొట్టి పనులు ప్రారంభించిన అనంతరం మాట్లాడారు. గత అసెంబ్లీ ఎన్నికల సమయంలోనే బీటీ రోడ్డులు మంజూరు అయినప్పటికి ఎన్నికల కారణంగా వాయిదా పడటం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ జుమ్మిడి సౌందర్య, జడ్పీటీసీ వేముర్ల సంతోశ్, పీఏసీఎస్ ఛైర్మన్ కార్నాథం సంజీవ్‌కుమార్, వైస్ ఎంపీపీ గజ్జల సత్యనారాయణ, కోఆప్షన్‌మెంబర్ జౌరోద్దీన్, ఎంపీటీసీలు పెసరి మధునయ్య, సంఘం శ్రీనివాస్, రాము, మాజీ సర్పంచ్‌లు బుర్స పోశమల్లు, చెన్న సోమశేఖర్, మాజీ ఉప సర్పంచ్ కొడిపె వెంకటేష్ ఉన్నారు.

పులికుంటలో బీటీ రోడ్డు పనులు ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే కోవ లక్ష్మి, జడ్పీ చైర్మన్ కోనేరు కృష్ణారావు

కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ

మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవ లక్ష్మి, కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా జడ్పీ చైర్మన్ కోనేరు కృష్ణారావులు గురువారం కల్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ జ్యోత్స్న, ఎంపీడీవో శంకరమ్మ, ఎంపీటీసీలు దుర్గం శ్రీవాణి, రఘుపతిలతో పాటు పలువురు ఉన్నారు.

‘పీఎం విశ్వకర్మ’తో చేతివృత్తులకు చేయూత

కలెక్టర్ వెంకటేశ్ దోత్రే

ఆసిఫాబాద్,మార్చి 7:ప్రధానమంత్రి విశ్వకర్మ పథకం ద్వారా అర్హులైన చేతివృత్తుల వారిని గుర్తించి అభివృద్ధికి చేయూతనందించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. గురువారం సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ దీపక్ తివారి,డీపీవో బిక్షపతి, ఎల్‌డీఎం కోవ హనుమంతరావు, ఎస్సీ సంక్షేమశాఖ అధికారి సజీవన్, పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ రఘుతో కలిసి ప్రధానమంత్రి విశ్వకర్మ పథకంలో లబ్ధిదారులను గుర్తించడం పై జిల్లాలోని పంచాయితీ కార్యదర్శులు, మండల పంచాయతీ అధికారులకు నిర్వహించిన శిక్షణ, అవగాహన కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రధానమంత్రి విశ్వకర్మ పథకం జిల్లాలోని 334 గ్రామపంచాయతీలు, 2 పురపాలక సంఘాల పరిధిలో 18 రకాల చేతి వృత్తుల వారి నుండి కామన్ సర్వీస్ సెంటర్ ద్వారా దరఖాస్తులు స్వీకరించి, అర్హులైన వారిని గుర్తించి వివరాలను జిల్లా స్థాయి అమలు కమిటీకి సమర్పించాలని సూచించారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికలలో భాగంగా పోలింగ్ కేంద్రాలలో అన్ని వసతుల కల్పనపై పంచాయతీ కార్యదర్శులు ప్రత్యేక దృష్టి సారించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన మంత్రి విశ్వకర్మ పథకం శిక్షకులు రాజేష్ యాదవ్, డీఎల్పీఓలు ఉమర్ హుస్సేన్, సురేందర్, మండల పంచాయతీ అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, మెప్మా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అర్హులకు గృహ జ్యోతి

ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలన గ్యారెంటీలలో భాగంగా జిల్లాలో అర్హులైన లబ్ధిదారులకు గృహ జ్యోతి పథకం అమలు చేయడం జరుగుతుందని కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని దస్నాపూర్‌లో జిల్లా అదనపు కలెక్టర్ దీపక్ తివారితో కలిసి ఇంటింటికి తిరుగుతూ లబ్ధిదారులకు జీరో కరెంట్ బిల్లును అందజేశారు. సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ వెంకటేశ్ దోత్రే

ప్రజాస్వామ్యంలో ఓటు విలువైనది

ప్రజాస్వామ్యంలో ఓటు ఎంతో విలువైనదని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. గురువారం ఆసిఫాబాద్ ఆర్డీఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఈవీఎం, వీవీ ప్యాట్ అవగాహన కేంద్రాన్ని అదనపు కలెక్టర్ దీపక్ తివారితో కలిసి పరిశీలించారు. కలెక్టర్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ఎంతో విలువైనదని, ఓటర్లు నిర్భయంగా, నిష్పక్షపాతంగా ఓటు హక్కును వినియోగించుకున్నప్పుడే సమర్ధవంతమైన నాయకత్వ ఎన్నిక జరుగుతుంద న్నారు. అనంతరం ఎంపీడీఓ కార్యాలయంలోని ప్రజా పాలన సేవా కేంద్రాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా పాలనలో వచ్చిన దరఖాస్తులను కంప్యూటరీకరణ చేసి ఉచిత విద్యుత్, గ్యాస్ సిలిండర్ పథకాలకు సంబంధించి అర్హులైన వారికి కేటాయించిన నమూనాలో రేషన్ కార్డు నెంబరు, గ్యాస్ కనెక్షన్ నెంబర్, తదితర లబిధ్దారుల వివరాలను స్పష్టంగా నమోదు చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ అధికారి శ్రీనివాస్, సంబంధిత అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రహదారుల నిర్వహణ పకడ్బందీగా ఉండాలి

వాంకిడి,మార్చి 7: జిల్లా పరిధిలోని జాతీయ రహదారుల నిర్వహణ పకడ్బందీగా ఉండాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. గురువారం వాంకిడి మండల కేంద్రంలోని ఇందిరానగర్ సమీపంలో గల జాతీయ రహదారి,ప్రక్కన ఉన్న మురుగునీటి నిల్వలపై జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారితో కలిసి కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వాహనదారులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా జాతీయ రహదారుల నిర్వహణ ఉండాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం

రెబ్బెనలో ఎంపీపీ సౌందర్యను సన్మానిస్తున్న మహిళలు

కాగజ్‌నగర్ టౌన్ : పద్మశాలీ సేవా సంఘం భవనంలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

ఆసిఫాబాద్, మార్చి7: మండంలోని బాబాపూర్ గ్రామంలో మైనారిటీ బాలికల గురుకుల పాఠశాలలో గురువారం టీఎస్ యుటీఎఫ్ అధ్వర్యంలో మహిళా దినోత్సవంను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఉపాధ్యక్షురాలు లైసెట్టి ప్రీతి మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో ఎదగాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు హేమంత్ షిండే,కోశాధికారి రమేష్, కాంపెల్లి ఉషన్న, ప్రిన్సిపాల్ పుష్పలత,సిబ్బంది శిరీష,షేహనాజ్,కల్పన,షాహిన్, సుధారాణి,రాజేశ్వరి,నాగమణి,వైశాలి,లత,కవిత, సబిత, అమూల్య,సునిత తదితరులు పాల్గొన్నారు.

కాగజ్‌నగర్ టౌన్, మార్చి 7: పట్టణంలోని పద్మశాలీ భవన్, సర్‌సిల్క్ యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఆశ్రమ పాఠశాలతో పాటు పాఠశాలల్లో ఘనంగా అంతర్జాతీయ దినోత్సవాన్ని గురువారం నిర్వహించారు. పీఆర్‌టీయూ తెలంగాణ రాష్ట్రం కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ఆధ్వర్యంలో పద్మశాలీ సేవా సంఘం భవనంలో నిర్వహించిన వేడుకల్లో ముఖ్య అతిథిగా మున్సిపల్ చైర్ పర్సన్ సాహిన్ సుల్తానా, సీడీపీఓ సురేఖ హాజరయ్యారు. పదోన్నతి పొందిని ఉపాధ్యాయు లను, వివిధ హోదాల్లో ఉద్యోగాలు సాధించిన మహిళలను ఘనంగా సన్మానించారు. యూ నియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సర్‌సిల్క్ బ్రాంచ్ లో జరిగిన కార్యక్రమంలో మెప్మా సిబ్బంది, ఆర్‌పిలు, మహిళా సంఘాల వీఏఓలు, సిబ్బంది కేక్‌కట్ చేసి వేడుకలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో పీఆర్‌టియూ టీఎస్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు శ్రీనివాస్‌రావు, ప్రకాష్, మండల అధ్యక్షులు భిక్షపతి, ప్రధాన కార్యదర్శి శ్రావన్‌కుమార్, మండల, జిల్లా నాయకులు బాబురావు, ప్రకాష్, రాంచెందర్, గంగా భవాని, సునిత, వరలక్ష్మి, సమత, సుజాత, విజయనిర్మల, సుజాత, అనురాధ, సునిత,రాజమణి, ఝాన్సి, శ్రీదేవి,పద్మావతి, కల్యాణి, జ్యోతి, శ్రీలత, సంధ్యారాణి, పద్మజ, బ్యాంకు మేనేజర్ ప్రశాంత్ మన్వార్, అసిస్టెంట్ మేనేజర్ రాజశేఖర్, క్యాషియర్ ప్రమోద్, సిబ్బంది దేవమ్మ, మెప్మా సిబ్బంది, ఆర్‌పిలు, స్వయం సహాయ సంఘాల మహిళలు, బ్యాంకు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

రెబ్బెన, మార్చి 7: బెల్లంపల్లి ఏరియాలోని గోలేటిటౌన్‌షిప్‌లోని సింగరేణి ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని మహిళలకు క్రీడా పోటీలు నిర్వహించారు. బెల్లంపల్లి ఏరియా పర్సనల్ మేనేజర్ రెడ్డిమల్ల తిరుపతి ముఖ్య అతిథిగా హాజరై క్రీడలు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ పీవో ప్రశాంత్, స్పోర్ట్స్ కోఆర్డినేటర్ మురహరి రావు, సీనియర్ సేవా సభ్యులు సోల్లు లక్ష్మి, కుందారపు శంకరమ్మ లతో పాటు మహిళలు ఉన్నారు.

ఆసిఫాబాద్ : గోలేటి లో టగ్ ఆఫ్ వార్ పోటీలు ప్రారంభిస్తున్న ఏరియా పర్సనల్ మేనేజర్ రెడ్డిమల్ల తిరుపతి

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని రెబ్బెన ఎంపీపీ జుమ్మిడి సౌందర్య, బీఆర్ఎస్ జిల్లా మహిళ ప్రధాన కార్యదర్శి కుందారపు శంకరమ్మ లు పేర్కొన్నారు. రెబ్బెన మండల కేంద్రంలో గురువారం బీఆర్ఎస్ మహిళా నాయకురాలు మన్యం పద్మ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మా జీ సర్పంచ్ బొమ్మినేని అహల్యాదేవి, బీఆర్ఎస్ మహిళ మండలాధ్యక్షురాలు అన్నపూర్ణ అరుణ, సీనియర్ నాయకురాలు మన్యం పద్మ లతో పాటు పలువురు ఉన్నారు.

కౌటాల, మార్చి 7 : కౌటాల టీజీబి శాఖ ఆధ్వర్యంలో గురువారం మహిళా దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలం గాణగ్రామీణ బ్యాంక్ మంచిర్యాల రీజనల్ మేనేజర్ మురళీమనోహర్, బ్యాంకు చైర్మన్ శోభా, మేనేజర్‌లు నరసింహ స్వామి,కిరణ్, ఫీల్డ్ ఆఫీసర్ మనోహర్, అకౌంటెంట్ రాజేశ్, క్యాషియర్లు గోపి, భా స్కర్, ఐకేపి ఏపీఎం తిరుపతి, సీసీలు శంకర్, తిరుపతితదితర సిబ్బంధి పాల్గొన్నారు.

ఏం జరిగినా సీఎం రేవంత్‌దే బాధ్యత

- ప్రొటోకాల్ పేరిట కాంగ్రెస్ నాయకులు దూషించడం సరికాదు
- ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవ లక్ష్మి

రెబ్బెన, మార్చి 7 : తనకుగానీ, బీఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు, కార్యకర్తలకుగానీ ఏదైనా జరిగితే సీఎం రేవంతే బాధ్యత వహించాలని ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవ లక్ష్మి పేర్కొన్నారు. గురువారం రెబ్బెన మండల కేంద్రంలో ఆమె విలేకరులతో మాట్లాడారు. రాంపూర్ గ్రామంలో బీటీ రోడ్డు ప్రారంభోత్సవానికి వచ్చిన తనను కొందరు స్థానిక కాంగ్రెస్ నాయకులు ప్రొటోకాల్ పేరిట అడ్డుతగిలారని, మంత్రి సీతక్క వచ్చే వరకూ ఎలాంటి పనులు ప్రారం భించవద్దని గొడవకు దిగారని, గిరిజన ఎమ్మెల్యే అయిన తనను దూషించడం ఎంత వరకు సమంజసమని మండి పడ్డారు. కేసీఆర్ సర్కారులో మంజూరైన పనుల ప్రారం భోత్సవంలో కొందరు కావాలని గొడవలకు దిగడం సరి కాదన్నారు. కాంగ్రెస్ నాయకులు అభివృద్ధిలో పోటీ పడా ల ని, అభివృద్ధి పనులు అడ్డగించడంలో కాదని చెప్పారు. బీఆ ర్ఎస్ ఎమ్మెల్యే అయినందున కనీసం ఎస్కార్ట్ కూడా కల్పించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కాగా, కాంగ్రెస్, బీఆర్ ఎస్ వర్గాల మధ్య వాగ్వాదం ముదరడంతో పోలీసులు జోక్యం చేసుకున్నారు. దీంతో కాంగ్రెస్ నాయకులు అక్కడి నుంచి వెళ్లిపోయారు. ఈ సమావేశంలో ఎంపీపీ జుమ్మిడి సౌందర్య, జడ్పీటీసీ వేముర్ల సంతోశ్, పీఏసీఎస్ చైర్మన్ కా ర్నాథం సంజీవ్‌కుమార్, వైస్ ఎంపీపీ గజ్జల సత్యనా రాయ ణ, సర్పంచ్‌ల సంఘం మండలాధ్యక్షుడు చెన్న సోమ శేఖర్, ఎంపీటీసీలు పెసరి మధునయ్య, సంగం శ్రీనివాస్, రాము, కో ఆప్షన్‌మెంబర్ జౌరొద్దీన్, నాయకులు పల్లె రాజేశ్వర్‌రావు, జుమ్మిడి ఆనందరావు, బొమ్మినేని శ్రీధర్, మడ్డి శ్రీనివాసగౌడ్ ఉన్నారు.

కాంగ్రెస్-బీఆర్ఎస్ నాయకుల మధ్య వాగ్వాదం

ఇద్దరు ఫారెస్టు డివిజన్ అధికారుల సస్పెన్షన్

కాగజ్‌నగర్ టౌన్, మార్చి 7: కాగజ్‌నగర్ ఫారెస్టు డివిజన్ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న ఇద్దరు ఫారెస్టు అధికారులపై సస్పెన్షన్ వేటు పడినట్లు చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్టు అధికారి ప్రభాకర్ నుంచి ఉత్తర్వులు జారీ అయ్యాయి. జిల్లా అటవీశాఖ అధికారి శాంతారాం తెలిపిన వివరాల ప్రకారం.. సూపరింటెండెంట్‌గా విధులు నిర్వహిస్తున్న విలాస్‌రావు, సీనియర్ అసిస్టెంట్ రఘులు సంబంధిత నిధులు సుమారు రూ.20 లక్షల వరకు లెక్కలు చూపలేదు. పలుమార్లు వీరిని బిల్లుల విషయమై అడిగినప్పటికీ నిర్లక్ష్యం చేయడంతో ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లగా వారు విచారించి విధుల నుంచి సస్పెండ్ చేసినట్లు ఉత్తర్వులు జారీ చేసినట్లు ఆయన తెలిపారు.

దరఖాస్తుల ఆహ్వానం

సిర్పూర్(టీ), మార్చి 7 : తెలంగాణ సాంఘీక సంక్షేమ గురుకుల మరియు తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాల లో 6, 7, 8 మరియు 9 తరగతులలో ఉన్న ఖాళీలను భర్తీ చేసేం దుకు అర్హులైన విద్యార్థుల నుండి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు కుమ్రం భీం జిల్లా గురుకులాల కో ఆర్డినేటర్ పోలోజు బాలరాజు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. మార్చి 4 నుండి 23 వరకు ఆన్‌లైన్లో దరఖాస్తు చేసుకోవాలని, ఎప్రిల్ 21న ప్రవేశ పరీక్ష నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.

నియామకం

తిర్యాణి,మార్చి 7: బీజేపీ ఎస్టీ మోర్చ జిల్లా నూతన ప్రధాన కార్యదర్శిగా మండలానికి చెందిన గెడం సుభాశ్ నియామకమయ్యారు. జిల్లా కేంద్రంలోని బీజేపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎస్టీ మోర్చ జిల్లా అధ్యక్షుడు కోవ విజయ్ కుమార్ గురువారం నియామక పత్రాన్ని అందజేశారు. ఈ పదవి బాధ్యతను ఇచ్చిన బీజేపీ ఎస్టీమోర్చ జిల్లా అధ్యక్షుడు కోవ విజయ్, బీజేపీ జిల్లా అధ్యక్షుడు కొత్తపల్లి శ్రీనివాస్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. బీజేపీ మండలాధ్యక్షుడు తోడసం భాస్కర్,ఎస్టీమోర్చ మండలకార్యదర్శి కోట్నాక బారిక్‌రావు తదితరులు ఉన్నారు.

బోధనపై దృష్టి సారించాలి

కెరమెరి, మార్చి 7: ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల చదువుపై ఉపాధ్యాయులు ప్రత్యేక దృష్టి సారించాలని ఏసీఎంవో పుర్క ఉద్ధవ్ అన్నారు. గురువారం మండలంలోని ఆశ్రమ ఉన్నత పాఠశాల అనార్‌పల్లితో పాటు చింతపల్లి, కొలాంగూడ, జైరాంగూడ, ఆందుగూడ గిరిజన సంక్షేమ శాఖ ప్రాథమిక పాఠశాలలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వార్షిక పరీక్షలకు 10వ తరగతి విద్యార్థులను సిద్ధం చేయాలని సూచించారు. ప్రాథమిక పాఠశాలలోనూ ఇప్పటి నుంచే విద్యార్థుల చదువు సామర్థ్యం పెంచేలా ప్రతి ఉపాధ్యాయుడు పాటుపడాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అనార్‌పల్లి పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బలిరాం, డీఆర్‌పీ వామన్, వార్డెన్ వసంత్‌రావ్, ఎస్‌సీఆర్పీ నరేష్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

జాతర ఏర్పాట్లు పరిశీలన

కాగజ్‌నగర్ టౌన్, మార్చి 7: మండలంలోని ఈస్‌గాం శివమల్లన్న స్వామి దేవాల యంలో 3 రోజుల పాటు నిర్వహించే మహాశివరాత్రి జాతర ఏర్పాట్లను గురువారం జిల్లా జడ్పీ చైర్మన్ కోనేరు కృష్ణారావు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లు చేయాలని ఆలయ ఈఓ గర్రెపెల్లి వేణుగోపాల్ గుప్తా, జాతర నిర్వహణ కమిటి సభ్యులకు సూచించారు. క్యూలైన్లు, బారికేడ్లు, తాగునీరు, సామియానాలు , తదితర సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు. అంతకు ముందు ఆలయంలో శివమల్లన్న స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు సంతోష్ శర్మ, నాయకులు సంజయ్‌సింగ్, వనమాలు, రాము, రాజు, తదితరులు పాల్గొన్నారు.

ఉరేసుకొని ఆత్మహత్య

సిర్పూర్(టీ), మార్చి 07 : మండలకేంద్రంలోని గోవింద్‌పూర్ కాలనీకి చెందిన తోర్ పరశురాం (43) ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు సిర్పూర్(టీ) ఎస్ఐ దికొండ రమేశ్ పేర్కొన్నారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం తోర్ పరశురాం కూలీ పని చేసుకుంటు జీవనం సాగిస్తున్నాడు. గురువారం ఉదయం తన అక్క ఇంటికి వెళ్ళి వస్తానని చెప్పి ఇంట్లో నుండి వెళ్ళాడు. మధ్యాహ్నం సిర్పూర్(టీ) గ్రామ శివారులోని చెట్టుకు ఉరేసుకొని ఆత్మహత్య చేసుకొని మృతి చెందినట్లు తెలిపారు.

ప్రొటోకాల్ విస్మరిస్తున్న అధికారులు

రెబ్బెన, మార్చి 7: అభివృద్ధి పనుల శంకుస్థాపనలలో అధికారులు ప్రొటోకాల్‌ను విస్మరిస్తున్నారని బ్లాక్ కాంగ్రెస్ మండలాధ్యక్షుడు దుర్గం దేవాజీ, కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు లావుడ్య రమేశ్‌లు ఆరోపించారు. మండలంలో జరిగిన పలు అభివృద్ధి పనుల శంకుస్థాపనలకు ఆదిలాబాద్ ఇన్‌చార్జి మంత్రి సీతక్కను అహ్వా నించకుండ అధికారులు ప్రొటోకాల్ విస్మరించటం జరిగిందన్నారు.

ఎమ్మెల్యే కోవ లక్ష్మిని అవమానిస్తే సహించం

రెబ్బెన, మార్చి 7: ఆదివాసీ నేత, ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవ లక్ష్మిని అవమానిస్తే సహించేది లేదని ఆదివాసీ హక్కుల పోరాట సమితి జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్గటి సుధాకర్, ప్రచార కార్యదర్శి కొడిపె వెంకటేశ్‌లు హెచ్చరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లాను సాధించి అభివృద్ధి కోసం అహర్నిశలు పాటుపడుతున్న కోవ లక్ష్మిని ప్రొటోకాల్ పాటించకుండ అవమానించటం ఎంత వరకు సమంజసం అన్నారు. ఆదివాసీ మహిళ ఎమ్మెల్యే కోవ లక్ష్మిని అవమానించటం పట్ల ఆదివాసీ సమాజం తీవ్రంగా ఖండిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కోలావార్ సేవా సంఘం మండల ప్రధాన కార్యదర్శి బుర్స పోశమల్లు, నాయకులు ఎర్గటి రామన్న, ఎర్గటి గోపాల్, టేకాం భీమేశ్, టేకాం భీమయ్య లతో పాటు పలువురు ఉన్నారు.

నేడు శ్రీ వేంకటేశ్వర స్వామి పల్లకీ ఊరేగింపు

కెరమెరి, మార్చి 7: మహా శివరాత్రి పర్వదినాని పురస్కరించి శివాలయాన్ని స్థానికులు ముస్తాబు చేశారు. మండల కేంద్రంలోని శివాలయంలో భక్తులు శుక్రవారం పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు జరుపుకోనున్నారు. మహాశివరాత్రిని పురస్కరించుకోని శివాలయం, అటూ వేంకటేశ్వర స్వామి ఆలయాలు విద్యుత్ దీపాలతో అందంగా అలంకరించారు.

ప్రజాపాలన సేవా కేంద్రం పరిశీలన

తిర్యాణి,మార్చి 7:ప్రజాపాలన సేవా కేంద్రాన్ని మండలంలోని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో వేమూల మల్లేశ్ కోరారు. మండలకేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రజాపాలన దరఖాస్తులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్ గోదావరి,ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

పారిశుధ్య పనులు

కాగజ్‌నగర్ టౌన్, మార్చి 7: మహాశివరాత్రి పర్వది నాన్ని పురస్కరించుకుని పట్టణంలోని కాపువాడ మీదుగా ఈస్‌గాం జాతరకు వెళ్లే భక్తులకు ఇబ్బందులు కల్గకుండా మున్సిపల్ చైర్‌పర్సన్ షాహిన్ సుల్తానా ఆధ్వర్యంలో పారిశుధ్య పనులు చేపట్టారు. వివిధ ప్రాంతాల నుండి జాతరకు వచ్చే భక్తులు రోడ్లపై ఇబ్బంది కల్గకుండా కాగజ్‌నగర్ చెక్‌పోస్టు నుండి కాపువాడ మసాల బ్రిడ్జి రోడ్డుకు ఇరువైపుల మట్టిని, గుంతలను పూడ్చి వేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ దస్తగిరి, కౌన్సిలర్లు పిరిసింగుల జైచందర్, వెన్న సంగీత, శివ ప్రసాద్, కీర్తి రేఖ శ్రీనివాస్, విజయ్‌యాదవ్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.